క్లుప్తంగా

మురికి కాల్వ పనులు ప్రారంభం


మురికి కాల్వ పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్, కాలనీవాసులు

నర్సాపూర్: మున్సిపాలిటీలోని 9వ వార్డు పరిధిలోని మారుతినగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ మురికి కాల్వ నిర్మాణానికి ఆదివారం మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు నర్సింహాగౌడ్, మహిపాల్ రెడ్డి, వెంకటేష్, రమేశ్, శ్రీనివాస్, వెంకట్‌స్వామి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్ ఎస్‌ఐగా యాదగిరి



చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల ఎస్‌ఐగా బి.యాదగిరి ఆదివారం బాధ్యతలు తీసుకున్నారు. తూప్రాన్ పట్టణ పరిధిలో విధులు నిర్వర్తించిన ఆయన బదిలీపై చిలప్‌చెడ్‌కు వచ్చారు. ఇంతకుముందు చిలప్‌చెడ్‌లో ఎస్‌ఐ విధులు నిర్వహించిన షేక్‌మహబూబ్ మద్దూరు మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ యాదగిరి మాట్లాడుతూ.. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల రక్షణకు నిరంతరం కృషి చేస్తానన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు


ఏర్పాటు చేసిన సోలార్ సిగ్నల్

శివ్వంపేట(నర్సాపూర్): హైవేపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నారు. మండల కేంద్రం శివ్వంపేటలోని తూప్రాన్ – నర్సాపూర్ హైవేపై 500 మీటర్లు రోడ్డు వెడల్పు చేసి డివైడర్ నిర్మించారు. ఇరుపక్కల సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో పలు ప్రమాదాలు జరిగిన విషయం గురించి సాక్షి దినపత్రికలో ప్రచురించారు. దీంతో సంబంధిత హైవే అధికారులు స్పందించారు. రోడ్డుకు ఇరు వైపుల సిగ్నల్ (సోలార్ బ్లిక్కర్) ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా డివైడర్ మధ్యలో పేరుకపోయిన మట్టి, పిచ్చిమొక్కలను సైతం తొలగించి రంగులు వేశారు.

ఎట్టకేలకు గది ఏర్పాటు


ఆలయం వద్ద ఏర్పాటు చేసిన షెడ్డు

శివ్వంపేట(నర్సాపూర్): చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఎట్టకేలకు మహిళా భక్తుల కోసం గది ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద నిత్యం సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్నారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు గది లేకపోవడంతో వారు పడుతున్న ఇబ్బందుల గురించి పలుమార్లు సాక్షి దినపత్రికలో వార్త ప్రచురితమైంది. అందుకు గాను దేవాదాయశాఖ సిబ్బంది స్పందించి ఆలయం ఎదుట మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక రేకుల షెడ్డు ఏర్పాటు చేశారు.

108లో ప్రసవం


108 అంబులెన్స్‌లో తల్లి, బిడ్డ

నర్సాపూర్ రూరల్: మండలంలోని ఇబ్రహీంబాద్‌కు చెందిన మహిళకు 108 సిబ్బంది ప్రసవం చేశారు. గ్రామానికి చెందిన నరేష్ భార్య అనూష ఏడు నెలల గర్భవతి. ఆమెకు అనారోగ్యంగా ఉండడంతో శనివారం నర్సాపూర్ ఏరియా ఆస్పత్రిలో చేర్చారు. ఆదివారం ఉదయం 4 గంటలకు ఆమెకు పురిటి నొప్పులు రావడంతో చికిత్స కోసం సంగారెడ్డి ఆస్పత్రికి తరలించాలని డాక్టర్లు సూచించారు. 108 అంబులెన్స్‌లో సంగారెడ్డికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు తీవ్రమయ్యాయి. దీంతో 108 సిబ్బంది వాహనంలోనే ప్రసవం చేశారు. నెలలు నిండక ముందే పాప జన్మించినా తల్లిబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నట్లు సిబ్బంది అలిమ్, రమేశ్ తెలిపారు.

సర్వాయి పాపన్న ఆదర్శనీయుడు

జిల్లా వ్యాప్తంగా ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. పాపన్న జీవితం నేటి అందరికీ ఆదర్శమని ఆయన్ను కొనియాడారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పాపన్నపేటలో..


టేక్మాల్(మెదక్): బొడ్మట్‌పల్లిలో..


నర్సాపూర్‌లోని పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి


రామాయంపేటలో..


రేగోడ్‌లో..


చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగిలో..


వెల్దుర్తిలో..


నర్సాపూర్: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


తూప్రాన్‌లో..


కొల్చారం(నర్సాపూర్): వరిగుంతంలో..

దేవులపల్లిలో 28 మందికి రక్త పరీక్షలు


దేవులపల్లిలో ఫీవర్ సర్వే చేస్తున్న వైద్యసిబ్బంది

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని దేవులపల్లిలో గ్రామంలో ఆదివారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఆదివారం కౌడిపల్లి పీహెచ్‌సీ సీహెచ్‌ఓ ఎలిజబెత్‌రాణి, సూపర్‌వైజర్ రమేశ్, ఎంఎల్‌హెచ్‌పీ స్వప్న, ఉదయశ్రీ వైద్యసిబ్బంది వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. 45 మందికి జలుబు, జ్వరం కీళ్లనొప్పులు ఇతర సమస్యలతో బాధ పడుతున్న వారిపై చికిత్సలు చేశారు. దీంతోపాటు 28 మందికి రక్తపరీక్షలు చేశారు. మలేరియా, టైఫాయిడ్, డెంగీ పరీక్షల కోసం రక్త నమూనాలు సేకరించి టెస్టులకు పంపించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఫీవర్ సర్వే చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు రేణుక, శిరోమణి, శోభ, ల్యాబ్ టెక్నీషియన్ సల్మాన్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

తండాను పంచాయతీని చేయాలి

రోడ్డుపై బైఠాయించిన తండావాసులు

కౌడిపల్లి(నర్సాపూర్): తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తండావాసులు ధర్నా చేశారు. ఈ సంఘటన మండలంలోని ముట్రాజ్‌పల్లి సింగమత్రితండా వద్ద ఆదివారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను పంచాయతీలుగా చేయగా తమ తండా పంచాయతీ ఏర్పాటు కాలేదన్నారు. దీంతో ముట్రాజ్‌పల్లి పంచాయతీ పరిధిలోని సింగమత్రితండా, కిష్టరేగడితండా, తాళ్లగడ్డతండాలను కలిపి ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని గత ఏడాది అప్పటి ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి విజ్ఞప్తి చేయగా.. జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. కాగా ప్రస్తుతం కొత్తపంచాయతీలు ఏర్పాటు చేస్తు కాంగ్రెస్ ప్రభుత్వం గజిట్ విడుదల చేయగా.. తమ పంచాయతీ పేరు లేదన్నారు. రెండుసార్లు మోసం జరిగిందన్నారు. నాయకులు, అధికారులు స్పందించి.. కొత్తగా గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో తండావాసులు సిద్ధునాయక్, శ్రీకాంత్, రమేశ్, సూర్యానాయక్, మారుతి, సురేష్, భిక్షపతి, మదన్, బాలునాయక్, రాజునాయక్, మోత్యానాయక్, శంకర్, సేవ్‌లానాయక్ పాల్గొన్నారు.

‘మాట తప్పిన సీఎం రేవంత్’

చిన్నశంకరంపేట(మెదక్): సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన గడువులోగా రైతులకు రుణమాఫీ చేయలేకపోయారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు, రైతు సమితి మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి విమర్శించారు. ఆదివారం చిన్నశంకరంపేటలో రైతులకు ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం కొర్రీలతో అనేక మంది రైతులకు అన్యాయం చేసిందన్నారు. ప్రభుత్వం వెంటనే బేషరతుగా పట్టాపాస్ పుస్తకం ఉన్న ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిన్నశంకరంపేట మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, నాగిరెడ్డిపేట మాజీ జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి ఉన్నారు.

నేతాజీ సేవలు మరువలేనివి


పెద్దశంకరంపేటలో నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

పెద్దశంకరంపేట(మెదక్): నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని బీజేపీ మండలాధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. ఆదివారం బీజేపీ కార్యాలయంలో నేతాజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్, కృష్ణ, శ్రీశైలం, సుభాష్, శివ, రమేష్ ఉన్నారు.

వడియారంలో..


వడియారంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చేగుంట(తూప్రాన్): మండలంలోని వడియారం గ్రామంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ బీజేపీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కోకన్వీనర్ గోవింద్ మండలాధ్యక్షుడు భూపాల్, ఎల్లారెడ్డి, గిరిగౌడ్, సత్యనారాయణ, రామకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి


పెద్దశంకరంపేటలో పోచమ్మ ఆలయ భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధిని తనవంతు కృషి చేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటలోని ప్రియాంక కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయం భూమిపూజలో కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. వీరితో పాటు ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ షెట్కార్, టీపీసీసీ సభ్యులు కర్నె శ్రీనివాస్, సాగర్ షెట్కార్, ఆలయ కమిటీ సభ్యులు ఫణికుమార్, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, మురళిపంతులు, వేణుగోపాల్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాయిని మధు, నారాగౌడ్, సుభాష్‌గౌడ్, రాజన్‌గౌడ్, గంగారెడ్డి, భానుగౌడ్, రామకృష్ణాగౌడ్, సతీష్‌గౌడ్, విఠల్‌రెడ్డి, తోట సత్యం తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో కరెంట్ మోటార్ల చోరీ

రామాయంపేట(మెదక్): మండలంలోని అక్కన్నపేట, ఝాన్సిలింగాపూర్ గ్రామాల శివారులో వ్యవసాయ బోర్లవద్ద రెండు కరెంట్ మోటార్లను శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. అక్కన్నపేటకు చెందిన రాము, ఝాన్సిలింగాపూర్‌కు చెందిన గోవర్ధన్ తమ వరిచేన్లకు నీరు పారించి ఇంటికి రాగా, రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బోరులో నుంచి మోటార్లను పైకి లాగి ఎత్తుకెళ్లారు. ఉదయం వెళ్లిన రైతులు తమ బోర్ల నుంచి మోటార్లు అపహరణకు గురైన విషయం తెలుసుకొని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నీరు లేక తమ పంటచేన్లు ఎండిపోయే అవకాశం ఉందని బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

శబరిమాత ఆలయ వార్షికోత్సవం

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలోని శబరిమాత ఆలయ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు సంగమేశ్వర పంతులు ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేక పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు డాక్టర్ టీవీపీ చారి, అంజనేయులు, మల్లేశం, వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం గౌడ్, మైలారం బాబు, కాలేరు యోగి, నర్సింలు, లింగారెడ్డి, వెంకటేశం, భూషణం తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కూకుట్లపల్లిలో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆదివారం కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు ఎక్బాల్ ఆధ్వర్యంలో రైతులకు రూ. 2లక్షల ఏకకాలంలో రుణమాఫీ చేసినందుకు నాయకులు, రైతులతో కలిసి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు యాదగిరి, ఏసు, ప్రభాకర్, అశోక్, బాగయ్య, వెంకటేశం, అర్జున్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా బోనాలు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో బోనాల పండుగ మహోత్సవం కనుల పండువగా ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లుట్లలో నిర్వహించిన ఉత్సవాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, నాయకులు హరికృష్ణ, స్వామి, యాదగౌడ్, మహేందర్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో మదన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు నీలంమధు, పీసీసీ కార్యదర్శి రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, సీనియర్ నాయకులు, బీజేపీ నాయకులు మురళీధర్‌యాదవ్, రమణరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

మాసాయిపేటలో మహంకాళి ఉత్సవాలు

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం మాసాయిపేటలో మహంకాళి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటిరోజు బోనాలు ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. ఉత్సవాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి పాల్గొని ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మధుసూదన్‌రెడ్డి, నాగరాజు, మాజీ ఎంపీటీసీలు సిద్ధిరాములు గౌడ్, కృష్ణారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతారెడ్డి


పిల్లుట్లలో నిర్వహించిన ర్యాలీలో కాంగ్రెస్ నేతలు


బోనాలతో మహిళలు


ఉత్సవాల్లో పాల్గొన్న రాజిరెడ్డి, భక్తులు

ఆలయాల్లో భక్తుల పూజలు


చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): తునికి నల్లపోచమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం ఉదయం దేవాదయశాఖ ఇన్స్‌పెక్టర్, ఆలయ ఇన్‌చార్జి ఈఓ రంగారావు, జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శివ్వప్ప, రాజేశ్ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

చాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చిట్కుల్ శివారులో మంజీరా తీరంలో వెలసిన చాముండేశ్వరి అమ్మవారిని ఆదివారం భక్తులు దర్శించుకున్నారు. భక్తులు అమ్మవారిని దర్శంచుకొని మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చేసి భక్తులకు తీర్థ, ప్రసాదాల వితరణ చేశారు.

సంక్షిప్త వార్తలు

◆ కొల్చారంలో పారిశుద్ధ్య సమస్యలు
స్పందించని ఎంపీడీఓ

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో నెలకున్న సమస్యలను ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లినా.. ఆయన స్పందించడం లేదని ఆ గ్రామ బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ కుమార్ ఆదివారం ఆరోపించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా, ముఖ్యంగా పాఠశాల పరిసర ప్రాంతంలో ఎక్కడికక్కడ పిచ్చి మొక్కలు ఎక్కువగా పెరిగి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఇదే విషయమై ఫోన్‌లో ఎంపీడీఓ కృష్ణవేణి దృష్టికి తీసుకెళ్లగా.. ఆదివారం సెలవు దినం స్పందించేది లేదంటూ సమాధానమిచ్చారంటూ ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సాక్షి ఎంపీడీఓను వివరణ కోసం ఫోన్ ద్వారా సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

◆ ఏఈఓలు బదిలీ

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలో ఇద్దరు వ్యవసాయ విస్తరణ అధికారులు బదిలీ అయ్యారు. చిన్నశంకరంపేట వ్యవసాయ విస్తరణ అధికారిగా మధులిక బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన మౌనిక కల్వకుంటకు బదిలీ అయ్యారు. అలాగే మడూర్ సెక్టార్‌కు శేఖర్ బదిలీపై రాగా శ్రీనివాస్ బదిలీ అయ్యారు.

◆ పద్మశాలి సంఘం ఎన్నికలు

తూప్రాన్: తెలంగాణ రాష్ట్ర స్థాయి పద్మశాలి ఎన్నికల్లో భాగంగా పట్టణ కేంద్రంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ఆదివారం పద్మశాలి కులస్తులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు దుర్గాప్రసాద్, లక్ష్మీనారాయణ, శివ్వంపేట్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రవి, శివ్వంపేట ప్రధాన కార్యదర్శి దుర్గం రమేశ్, పద్మశాలి కులస్తులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

◆ సన్మానం

పాపన్నపేట(మెదక్): సర్వాయి పాపన్న విగ్రహ ప్రదాతను ఆదివారం మల్లంపేటలో సన్మానించారు. మండలంలోని మల్లంపేట గ్రామానికి చెందిన వెంకటరమణగౌడ్ గ్రామంలో పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీంతో గ్రామానికి చెందిన మండల యువకులు, గౌడ కులస్తులు ఆయన్ను సన్మానించారు.

◆ వ్యక్తిపై కేసు నమోదు

శివ్వంపేట(నర్సాపూర్): కత్తితో వదినపై దాడికి పాల్పడిన మరిదిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మహిపాల్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని చెండీ గ్రామానికి చెందిన మియ్యాడి జయమ్మపై మరిది సూర్యం భూమి వివాదంలో అదివారం గొడవపడి కత్తితో దాడికి పాల్పడ్డాడు. అడ్డుగా వెళ్లిన కొడుకు యాదగిరిపై సైతం దాడి చేసినట్లు ఎస్సై చెప్పారు. ఇద్దరిపై దాడికి పాల్పడిన సూర్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

పొంగిపొర్లుతున్న వాగులు


పిల్లుట్లలోని ఇంటి ఎదుట నిలిచిన వర్షపునీరు


తూప్రాన్: కిష్టాపూర్ చెక్‌డ్యాం పరవళ్లు

తూప్రాన్: జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న క్రమంలో మండలంలోని కిష్టాపూర్ చెక్‌డ్యాం పొంగిపొర్లుతుంది. దీంతో హల్దీవాగు పరివాహక ప్రాంత రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వాగును చూసేందుకు ప్రజలు తరలి వస్తున్నారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పిల్లుట్ల, లింగోజిగూడ, కొత్తపేట తదితర గ్రామాల్లో ఏకదాటిగా గంట పాటు కురిసిన వర్షానికి పలు ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది.